పత్రికాప్రకటన కాకినాడ, 24.8.2018

స్మార్ట్ సిటి రెండవ దశ ప్రోజెక్ట్‌ల క్రింద ఎంపిక చేసిన ప్రాధాన్యతా పనులకు ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కాకినాడ స్మార్ట్ సిటి కార్పొరేషన్ లిమిటెడ్ (కెఎస్‌సిసిఎల్) 14వ బోర్డు డైరక్టర్ల సమావేశం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షతన ఆయన చాంబరులో జరిగింది. సమావేశంలో తొలుత కెఎస్‌సిసిఎల్ నిర్వహణకు అవసరమైన సిఎఫ్‌ఓ, కంపెనీ సెక్రటరీ, ఛీఫ్ టెక్నికల్ ఆఫీసర్, ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్స్, ఆర్కిటెక్ట్‌ల నియామకాలపై బోర్డు చర్చించి ఆమోదించింది. అలాగే కెఎస్‌సిసిఎల్ అకౌంట్ల వార్షిక ఆడిటింగ్ జరిపించేందుకు నిర్ణయించింది. నగరంలో 270 కోట్ల నిధులతో తొలిదశ స్మార్ట్ సిటీ ప్రోజెక్ట్‌ల క్రింద చేపట్టిన 19 పనులపురోగతిని సమీక్షించింది. రెండవ దశ క్రింద ప్రతిపాదించిన పనులలో 60 కోట్ల నిధుల అంచనాతో స్మార్ట్ రోడ్-2, 20 కోట్ల నిధులతో కెనాల్ ఫ్రంట్ డెవలెప్‌మెంట్, 15 కోట్ల నిధులతో కన్వర్టిబుల్ స్టేడియం, 20 కోట్ల నిధులతో గోదావరి కళాక్షేత్రం, 15 కోట్ల నిధులతో సైన్స్ సెంటర్ పనుల డిజైన్లను పరిశీలించి వాటిని తొలి ప్రాధాన్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చేసిన సూచనను బోర్డు ఖరారు చేసింది. సమావేశంలో నగర మేయర్ సుంకర పావని పాల్గొంటూ నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైన చోట్ల సిసి రోడ్లు ప్రతిపాదనలలో పొందుపరచాలని కోరారు.

సమావేశంలో మున్సిపల్ పరిపాలన ఆర్‌డి నాగరాజారావు, కాకినాడ నగర ఇన్‌చార్జి కమీషనర్ కె.రమేష్, కెఎస్‌సిసిఎల్ సిఈఓ సుజయ్ అరుణ్, ఎస్ఈ విజయ్‌కుమార్, డైరక్టర్లు జెవిఆర్ మూర్తి, కృష్ణకుమార్, ఆడిటర్ సుబ్బారావు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)